జగన్‌తోనే సుపరిపాలన

- ఆశీర్వదించండి.. అండగా ఉంటా
- వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



46వ వార్డు తాటిచెట్లపాలెం జంక్షన్ రహదారిలో పాదయాత్రగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

కంచరపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. జీవీఎంసీ 46వ వార్డులో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కై లాసపురం, తాటి చెట్లపాలెం కస్తూరినగర్ 1, 2 ప్రాంతాల్లో కె.కె.రాజు పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానికులను, చిరు వ్యాపారులను ఆప్యాయంగా పలకరించారు. పలువురు వృద్ధుల దీవెనలు ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ విడుదల చేసిన వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ప్రజలు పూర్తిగా స్వాగతిస్తున్నారన్నారు. తనకు అవకాశమిచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటూ సేవ చేసుకుంటానని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటా ప్రజలు ఆయనకు హారతులు పట్టారు. ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, జీవీఎంసీ కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, జి.వి.రవిరాజు, సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం



డీఎల్‌బీ గ్రౌండ్‌లో క్రీడాకారులతో ముచ్చటిస్తున్న కె.కె.రాజు

కంచరపాలెం: వైఎస్ జగన్ ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసిందని వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా మంగళవారం ఉదయం కైలాసపురం డీఎల్‌బీ గ్రౌండ్స్‌లో స్థానిక క్రీడాకారులు, కోచ్, వాకర్స్‌తో ఆయన ముచ్చటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఐదేళ్లలో అందించిన సంక్షేమాభివృద్ధిని వారికి వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ విజయానికి సహకరించాలని, తద్వారా క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని కె.కె.రాజు అన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా



ఆక్సిజన్ టవర్స్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: జీవీఎంసీ 23, 24 వార్డుల పరిధి సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్‌లో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతి ఫ్లాట్‌కు వెళ్లి కరపత్రం అందించి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఉత్తర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. తనకు అవకాశమిచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా నని హామీ ఇచ్చారు. సతీష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ



వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నాయకులు, యువకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

సీతమ్మధార: ఎన్నికల వేళ.. వైఎస్సార్‌సీపీలోకి వలసలు భారీగా పెరుగుతున్నాయి. జీవీఎంసీ 53వ వార్డు శివనగర్ యూత్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బత్తుల సంజీవనాయుడు ఆధ్వర్యంలో యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమక్షంలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో లంకా భాస్కరావు, అంబటి శైలేష్, చంద్రమౌళి, సాయి తదితరులు పాల్గొన్నారు.

కె.కె.రాజుకు శిష్టకరణాల సంపూర్ణ మద్దతు



మీడియాతో మాట్లాడుతున్న హరి పట్నాయక్

సీతమ్మధార: వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉత్తర నియోజకవర్గ శిష్టకరణ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ హరి పట్నాయక్ తెలిపారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. తమ శిష్టకరణ సామాజిక వర్గాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి బీసీ–డీ జాబితాలో చేర్చారని, ఆ విశ్వాసంతోనే వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్నామన్నారు. తమ కులానికి బీసీ కార్పొరేషన్ చైర్మన్ ఇచ్చారని గుర్తు చేశారు. శిష్టకరణ సామాజిక వర్గాన్ని కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేసిందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని తాము ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని హరి పట్నాయక్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా బీసీ కమిటీ సెక్రటరీ పి.ఎస్.మూర్తి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పిలి గణేష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయ సందర్శన



సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుంటున్న ఈవో శ్రీనివాసరెడ్డి

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయాన్ని మంగళవారం బురుజుపేట కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు రాజాస్వామి ప్రత్యేక పూజలు చేశారు. షిర్డీసాయి ఆలయ ఈవో శేఖర్‌బాబు, సిబ్బంది శివ పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికుల కోసం వాల్తేర్ డివిజన్ ఏర్పాట్లు

తాటిచెట్లపాలెం: వేసవి కాలం, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజన్ పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సీనియర్ డీసీఎం సందీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డివిజన్ నుంచి ఆయా మార్గాల్లో మొత్తం 12 ప్రత్యేక రైళ్లు, వాల్తేర్ డివిజన్ మీదుగా మరో 40 రైళ్లు నడుపుతున్నట్లు చెప్పారు. మార్చిలో 124 కోచ్‌లు, ఏప్రిల్‌లో 210 కోచ్‌లు అదనంగా రైళ్లకు జత చేయడం ద్వారా సుమారు 23 వేల మంది ప్రయాణికులకు అదనంగా బెర్తులను సమకూర్చామన్నారు. వేసవిలో ప్రయాణికులకు శుద్ధి చేసిన తాగునీటిని అన్ని స్టేషన్లలో అందుబాటులో ఉంచామని, సాధారణ ప్రయాణికుల కోసం జనరల్ బోగీల వద్ద ఐఆర్‌సీటీసీ సహకారంతో ఎకానమీ మీల్స్, స్నాక్స్ కౌంటర్స్ అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

క్లుప్తంగా

ఘనంగా కుంచమాంబ మారువారం పండగ



అన్నప్రసాదం వడ్డిస్తున్న కె.కె.రాజు

మర్రిపాలెం: మర్రిపాలెం మెయిన్ రోడ్డులో కొలువైన కుంచమాంబ అమ్మవారి మారువారం పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ముందుగా ఆయన అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 5 వేల మంది అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు. చిరంజీవి, అమర్ రెడ్డి, అంబటి శైలేష్, షేక్ బాబ్జి, అలజంగి కృష్ణ, వార్డు నాయకుల పాల్గొన్నారు.

ఇన్ఫాంట్ జీసస్ చర్చిలో కె.కె.రాజు ప్రార్థనలు



చర్చిలో ఫాదర్లు, సభ్యులతో కె.కె.రాజు

సీతమ్మధార: సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఎదురుగా ఉన్న ఇన్ఫాంట్ జీసస్ చర్చిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రత్యేక పార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఫాదర్లు వర్గీజ్ చెప్రేత్, ప్రేమ్ ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో ఫాతిమారాణి, నిఖిలేష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా ఓటేయండి



ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న కీర్తి పట్నాయక్

మురళీనగర్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కుప్పిలి కీర్తి పట్నాయక్ కోరారు. ఓటు హక్కు వినియోగంపై ఆమె ఆధ్వర్యంలో మంగళ వారం మురళీనగర్ వాకర్స్, స్కేటింగ్ పార్కుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్శకులు, వాకర్స్‌ను ఆమె కలిసి ఓటు హక్కు విలువ పెరిగే విధంగా వినియోగించుకోవాలన్నారు. నూరు శాతం ఓటింగ్‌కు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఓటు వేయాలని సూచించారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే అందరికీ సంక్షేమం



మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తాటిచెట్లపాలెం: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. 45వ వార్డ్ భీమిలి పరిధి కొండవాలు ప్రాంతాల్లో కార్పొరేటర్ కంపా హనోకు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగాలమ్మపురం, సింహగిరి కాలనీ, గణేష్‌నగర్ కాలనీల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. అనంతరం యాంకర్ శ్యామల మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్ వైపే ఉన్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ఆయనపై ప్రజలకున్న అభిమానమే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. అనంతరం 14వ వార్డు గణేష్‌నగర్‌లో కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజుతో కలిసి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారం చేశారు. పార్టీ 45వ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, వార్డు ఇన్‌చార్జి జక్కువ రాజగోపాల్ పట్నాయక్, కారుకొండ రాజు యాదవ్, లాలం శేఖర్, సింగంపల్లి రామారావు, ఎల్.రవిశంకర్, సబ్బవరపు సురేష్, బి.సుధ, సత్యానంద రెడ్డి, భాస్కర్ రెడ్డి, నూకరత్నం, శ్రీనివాస్, రమణమూర్తి, రమేష్, నాయుడు, మహేష్ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

సీతమ్మధార: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు(ఈవీఎంలు) ఉపయోగించే విధానంపై పోలింగ్ బూత్ అధికారులకు ఉత్తర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డి.అఖిల అవగాహన కల్పించారు. సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్వో సూచించారు.

ఇద్దరిపై వ్యక్తి దాడి

మర్రిపాలెం: ఇద్దరు వ్యక్తులు రోడ్డు దాటుతుండగా.. ఓ వ్యక్తి కారులో వచ్చి వారిని ఢీకొట్టి.. తిరగబడి దాడి చేసిన ఘటన కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా.. ఇద్దరు వ్యక్తులు మంగళవారం రాత్రి మురళీనగర్ రామాలయం మీదుగా తెన్నేటినగర్ వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా.. అటుగా కారులో వస్తున్న ఓ వ్యక్తి వారిని స్వల్పంగా ఢీకొన్నాడు. ఈ క్రమంలో బాధితులు కారు నడుపుతున్న వ్యక్తిని ప్రశ్నించగా.. వారిపై తిరగబడి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఒక వ్యక్తికి చెవి నుంచి దవడ వరకు గాయాలవడంతో 108లో ఆస్పత్రికి తరలించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని సమీక్షించారు. దాడి చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గంజాయి రవాణా చేస్తున్న మైనర్ అరెస్ట్

తాటిచెట్లపాలెం: గంజాయి అక్రమంగా తరలిస్తున్న మైనర్‌ను రైల్వే పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ బాలాజీరావు సిబ్బందితో కలిసి విశాఖ రైల్వేస్టేషన్‌లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన మైనర్ వద్ద 16 కేజీల గంజాయి గుర్తించారు. అతడి నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని జువైనల్ హోంకు తరలించినట్టు జీఆర్పీ ఎస్ఐ తెలిపారు. ఒడిశా నుంచి విశాఖ మీదుగా సికింద్రాబాద్‌కు గంజాయి రవాణా చేస్తున్నానని తెలిపినట్లు జీఆర్పీ సిబ్బంది చెప్పారు.

పేద కుటుంబాలకు వితరణ

మురళీనగర్: మానవ సేవే మాధవ సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మురళీనగర్‌లో పేద కుటుంబాలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. దివ్యాంగులు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న 15 కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ సరకులు అందించారు. కార్యక్రమంలో మానవ సేవే మాధవ సేవ అసోసియేషన్ అధ్యక్షుడు సనపల భానుప్రకాష్, ఉపాధ్యక్షులు కేవీఎస్ఎస్ ప్రసాద్, డి.వరప్రసాద్, కార్యదర్శి ఎస్.సీతారామకృష్ణ, ఉప కార్యదర్శులు పి.సంతోష్‌కుమార్, పి.సతీష్‌కుమార్, కోశాధికారి కేవీ వర్మ, ఉపకోశాధికారి పి.వెంకటరావు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రచార పర్వం



కంచరపాలెం: 55వ వార్డులో కె.కె.రాజును గెలిపించాలని ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 54, 55 వార్డుల ఎన్నికల పరిశీలకుడు బాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, కాయిత పైడి రత్నాకర్ యాదవ్ తదితరులు



సీతంపేట: వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు మద్దతుగా 44వ వార్డు అబిద్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బాణాల తరుణ్



మర్రిపాలెం: 50వ వార్డులో కె.కె.రాజును గెలిపించాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్



సీతంపేట: 43వ వార్డు శ్రీనివాసనగర్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ



మర్రిపాలెం: 49వ వార్డులో ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని కోరుతున్న కార్పొరేటర్ అల్లు శంకరరావు, పార్టీ శ్రేణులు